# అక్షరాభ్యాసం : :

రచన :
''రామ్‌శ్రీ''

'పెద్దలు తమ పిల్లలు చక్కగా పెరిగి పెద్దయై అందరికంటె మిన్నయనిపించుకోవాలి...ఆడపిల్లలయితే, తమతమ భర్తలతో హాయిగా కాపురాలుజేతూ, అందరిలో కితలలో నాలుకవలెనుండాలి కోరుకుంటారుకాని, కొన్నాళ్ళయ్యాక వారి జాతకాలలో ప్రకారం నడుస్తుంది. విధి ఎదురు తిరుగుతోంది. అనుకోండి జరిగి తీయతుంది.

'ఏం జాతకండి....అదృష్టవంతురాలు....పదిహేడవ యేట నీ వివాహం అవుతుంది....చక్కని వరుడు వస్తాడు....దాంపత్య జీవనం ఎంతో సుఖంగా నడుస్తుంది ....యిద్దరు మగవారూ....' అంటూ ఆనాడు పుట్టగానే నన్నుగూర్చి జ్యోతీస్కులు వర్ణించారట....

'అమ్మాయి కాలు పెట్టడమే తరువాయి....వారి అదృష్టం ఏం చెప్పను.' ఇత్యాదులు అన్నారట నా చిన్నతనంలో....

* * *

'అబ్బాయి జాతకం చాల మంచిది. 1 టవ యేటనే చదువుపూర్తిచేస్తాడు, సాధ్యమైనంతవరకూ యింకా పైగా చీదవచ్చుకూడా....' అంటూ చెప్తున్న మాటలువిని నాకు నవ్వొచ్చింది...అంతే గాదు తలచుకుంటూ కన్నీరు కార్చాను....అంతా ఆయన పోలికలూ....అని అంటూంటే ....నా స్మృతులన్ని వెనక్కు నడచాయి.

* * *

'అమ్మాయీ జానకీ....అమ్మాయి' అంటూ అమ్మ పిలిచింది, నేనేదో ఆలోచిస్తున్నాను.

'అది కాదమ్మా.... నా మాట విను....ఏమీ పేచీ పెట్టకు....బావను చేసికో....' ఏమో బావను చేసుకోవాలంటే మనసొప్పడం లేదు. చిన్నతనంనుంచి ఆయన మన యింటిలో పెరిగాడు....కలిసి తిరిగాం....ఏదో మనస్సులో భావం ఏర్పడ్డది, అందుచేత ఏమీ తోచడంలేదు..,

'బావా!....' అంటూ ఓ సారి పిల్చాను....అమ్మ పిలుస్తున్నదని చెప్పాను. వినిపించుకోక పోవడం జరిగింది, అమ్మవచ్చి నాలుగు తిట్టింది. బావకేగాక, నాకూ ముండో నా కర్థం కాకపోవడంలో బావకు నామీద కోపం వచ్చింది.

'జానీ! నీ పని చెబుతానుండు....' అంటూ ఫెల్లున చెంపమీద కొట్టారు. కళ్ళ నీరు గిర్రున తిరిగాయి. అప్పట్నుంచి మీరంటె నాకేతో కోపంగా ఉండేది.

ఇవన్నీ నాకు జ్ఞాపకానికొచ్చాయి... యిద్దరం ఒక చోటనే వుండి ప్రేమించుకున్నాం....కాని పైవాకిన దృష్ట్యా మేము ప్రేమించుకోలేక పోయాను.

అందుచేత అమ్మతో గట్టిగా చెప్పాను. 'అమ్మా బావను చేసికోలేను.'

అమ్మ నా మాట విన్పించుకోలేదు. నన్ను వత్తుడి చేసింది. ఏం చేయలేక పోయాను.

* * *

వివాహం పెద్ద ప్రయత్నంగా, బ్రహ్మాండంగా చేయలేకపోయినా, ఏదో అయిందనిపించారు. నా తీవ్ర ఆందోళన, అత్మకసి, పిల్లయిచ్చి యింకేమీ లేదు.

'అమ్మా! అత్తంట్లో ఏలా వుంటావో, జాగ్రత్త.... వదనా... అమ్మాయీనెలా చూచుకుంటావో' అంటూ అమ్మకానీరు కార్చింది అప్పగించుతాడు. అమ్మ ఏదో శాశ్వతానందం అనుభవిస్తానని, ఎరిగిన సంబంధం అని అనుకొని బావ కిచ్చివేసింది...

మా కాపురం సరిగ్గా రెంఢేళ్ళు జరిగింది. మా 'బావ' అనుకోకుండా రాజు ఓ రాత్రి గుండె కొస్త అగి చనిపోయాడు....ఏం చెప్పను...అప్పుడు నేను గర్భవతిగానున్నాను. మావాళ్ళంతా గొల్లుమన్నారు, ఏం చేయాలి?..

అందరూ ఆతరించారు. ఆస్తి పోయింది. చేసికొన్న మొగుడు కాస్తా గట్టెక్కాడు. అందరూ అదోరకంగా అన్నారు....

'రాధా...అమ్మాయినెలా చూస్తావో?' అంటూ నన్ను చెల్లెకు అప్పగించింది. చెల్లెలు గురి ఏనాని క్రితమే వివాహం అయింది. మామరదిగారుకూడా చాలా మంచివారు. మాకు ఎరిగిన వారే. ఏంచేయను దిక్కుతోచక వారింట చేరాను. ఆలా సంవత్సరం గడిచింది. చిన్నవాడికి రెండో

ఉన్న కష్టాలన్నీ గట్టెక్కినాయి. నా జీవితం ఎలా పోవాలో, ఎలా జీవించాలో అర్థంకాక తికమకపడ్డాను. చివరకో నిర్ణయానికి వచ్చాను. ఎలాగో రెండేళ్లు కష్టపడ్డాను. ఫలితం మంచిదయింది. ఏలాగో యీ పాఠశాలలో చేరాను. గత నాలుగేళ్ళుగా యిక్కడే వున్నాను..'

అంటూ జానకిగారు వ్రాసిన లేఖ చదివిన రామానికి అదోలా అనిపించింది. ఎందుకిలా వ్రాసింది. అత్తగారింటా ఎందుకు చెప్పుకుంది,? యీలా వ్రాయడంలో ఆంతర్యం. ఎవరైనా చూస్తే ఏమనుకొంటారు!

'ఒకరి కష్టాఖు మరొకరికి చెప్పుకుంటే ఏమీ అనరు. కడుపులో దాచుకోలేక ఉన్న మాట అనేశాను, మీరేమైనా అనుకోండి!..' అంది జానకి ఓనాడు రామునితో.

రామానికేం తోచలేదు. పైగా గట్టిగా మాట్లాడే స్వభావంగల మనిషి. ఎంత బాగా మాట్లాడ్తుంది, ఆలోచనల్లో పడ్డాడు.

'ఆలోచనలలో పడి చేయవలసిన పనులు మరిచిపోకండి' అని హెచ్చరిస్తూ వుండేది జానకి.

'ఏమండీ!' పిల్చిందా నాడు రామాన్ని. రామం వినిపించుకోలేదు. 'కోపమా!' అంది. ఆ మాట యిదివరలో చాలా సార్లు అన్నా. ఏమీ అనలేదు. 'కోపమా! లేదే!' క్లుప్తంగా జవాబిచ్చాడు రామం.

'కోపం లేకపోతే మాట్లాడరేమండీ!' పిలిచినా పలుకరూ?'

'అవసరం లేక.'

'నాకుంది.'

'అప్పుడు మాట్లాడుతూనే ఉన్నాను.'

'మంచిదారే.'

'కాకపోవచ్చు.'

'కావచ్చు ననెందుకనుకోకూడదు!'

'నష్టమౌతుంది'

'లాభముంది కనుకనే.'

'అయితే మంచిది.'

'చెడుగెందుకయింది.'

'అసలు యింతకూ మీరు వచ్చిన పని.'

'మీకు కోపం వచ్చిందేమో..సంజాయిషీ చెప్పుకుందామని..'

'అక్కర్లేదు....' అన్నాడు కొంచెం కోపంగా రామం. అన్నాడేగాని ఎందుకు అన్నాకా బాధపడ్డాడు.

అబ్బ! ఏలా మాట్లాడింది. చమత్కారంగా మాట్లాడింది. ఆమెను చూసి వర్ణించడంలో పడ్డాడు పాపం!

ఆవిడెప్పుడూ ఎర్ర చీర కట్టుకుంటుంది. అప్పుడే ఆమె బాగుంటుంది. నల్లని మొఖంలో ఛాయయుంది.' అనుకుంటూ యింటి దారి పట్టాడు రామం.

'అదికాదు చెల్లీ. ఆయన బాగా చదువుకున్నవారు. ఆయనచేత అక్షరాభ్యాసం చేయిస్తే, అబ్బాయికి బాగా!..'

'నిజమే! ఏలా పిలుస్తావు. ఏం బాగుంటుందే. నిన్న


మీ ఆభరణాలను
జ్యోతి, సన్ బ్రాండ్, & అప్పోలో స్టార్
వజ్రములతోనే అలంకరించండి.
వివరములకు
అలగి మనవాలన్ శెట్టి
తపాలు పెట్ట నెం: 411. ::: తిరుచిరాపళ్ళి-8.

లేక మొన్న వచ్చిన ఆయన్ను పిలిస్తే మిగతావారేమనుకుంటారో ఆలోచించావా? బామరిదిగారితో ఏం చెబుతావు.'

'అదికాదు రాధా, స్కూలులో మేష్టరాయె, పిలుస్తే తప్పా ఏం?' అంది జానకి కొంచెం గట్టిగా,

తప్పేముంది. తప్పు ఎందుకుంటుంది. నీకూ ఆయనకు ఏమి సంబంధం లేదంటావా? ఇదేదో మర్యాద కుటుంబం అనుకున్నారా? లేక మీ ఇష్టంవచ్చి తిరుగుతారా?'

'అది కాదండి.'

'అన్ని నాకు తెల్సు. నీవు బడికి వెళ్ళి చేసే పని యిదా? ఆ మేష్టరితో నీకేంపని, చెప్పు,' అని గద్దించాడాయన. ఆ మాటలతో యింకేమీ మాట్లాడలేకపోయింది జానకి.

'పాపం, ఆయన చాలా మంచివారండి, అబ్బాయి అంటే ఎంతో యిష్టం కూడాను. ఏ పూటా ఆయనవద్దే తిరుగుతుంటాడు,' అంటూ ఉపన్యాస ధోరణిలో అంటున్న ఆమె మాటలకు అడ్డువచ్చి

'అందుకే ఆయనతో పరిచయం చేసుకున్నావు. యివాళ యింటికి రప్పిస్తావు. రేపు ఆయనతో సినిమాలకు, నాటకాలకు కెళతావు' అన్నాడు కోపంగా.

జానకి ఏమీ మాట్లాడలేదు.

మీకు సంబంధం లేకపోతే! ఆయనకు ఏమని ఉత్తరం రాశావు, చెప్పు.

''అక్షరాభ్యాసం మీరే చేయాల....నీ....తప్పక వస్తారని....''

''ఊహూ....ఏం చుటమని వ్రాశావు యివాళ నీకు



అన్నం లేకుండాపడి వుండు అంటూ ఏం చేయలేక.... కోపంలో వెళ్ళి పోయాడు మరిది రాఘవయ్యగారు.

జానకి ఎంతోసేపు వెక్కి-వెక్కి ఏడ్చింది. ఏం లాభం. తాను అనుకున్న దొకటి. అయింది మరొకటి. ఎంత పనిజరిగింది. అయిదో యేటా వచ్చిందని అక్షరాభ్యాసం చేయాలని యింటో ఉబలాట పడ్తున్నారు.... అవును ఆ మేష్టరితో చేయిస్తే యింకా బాగా చదువు వస్తుందని ఆశపడ్డది కాని యింకోలా జరిగింది....

"అక్క అన్న లే!" అంటూ బ్రతిమాలింది చెల్లెలు కంచంలో అన్నం పెట్టుకొని వచ్చి....

"అక్కర్లేదులె....వెళ్ళు. మళ్ళఆయనవస్తారు...."

"ఏం చాటుగాలెట్దాం అనుకున్నావా?....అంటూ కంచాన్ని తన్నేశాడు. ఏమీ....మూడు రోజులు అక్షరాభ్యాసం ఉంది...యీనాడు జరిగిన తగాదాలు చూస్తే.... ఆనాడెలా జరుగుతుందో? ఊహించుకో లేక పోయారు. ఆరాత్రి నిద్రలేదు జానకి....

భళ్లున తెల్లవారింది. కాని నిద్రలేదు. కళ్ళ మూతలు పడ్తున్నాయి. ఏం చేస్తుంది. బడికి వెళ్ళి కలుపుగా. నడుస్తు బయిల్దేరింది జానకి ఏమిటో తలచుకుంటూ....

"విన్నావా లలితా! రేపు అక్షరాభ్యాసం చేరా బోతున్నాను...,యిదే ప్రధమం..," అంటూ సంతోషంగా వచ్చి యింటో ఆమాట కాస్తాఊదేడు రామం భార్య చెవిలో.

"ఆలాగటండీ! ఎక్కడా!" అంది చొక్కసవరిస్తూ.

"మా పంతులమ్మ యింట్లో...." తపీమని అనేసి నాలిక కొరుక్కున్నాడాయన.

"యింకేం...పంతులమ్మ యింటికి కూడా పోతున్నారన్నమాట!" అందిస్థాయీ పెంచుతూ.

"అది కాదు లల్లీ! పంతులమ్మ ఎంతమంచిది అనుకున్నావ్. అబ్బ!. నిన్ను ఓసారి చూడాలన్నదే.... రమ్మంటావా?, నీవు పోతావా?"

"నేను పోవాలి సిగ్గులేక." అంది మూతి ముడుచుకుంటూ.

"అదికాదె. నీవు చూశావా అసలు. నలుపు అయితే మాత్రం. ఏం. ముఖంలో [illegible] లాడుతున్న ఆమె ముఖం పత్తికాయలా ఆమె కల్లా. నవ్వితే సొట్టబడే బుగ్గలూ."

"ఆగండి. యికచాలు ఆవర్ణన. అయితే పెళ్ళి అయిందాండీ!"

"అయింది పాపం. కాని చిన్న తనంలో వైధవ్యం ప్రాప్తించింది అందుకనే ఎప్పుడూ తెల్లవాయిలు చీరె. చక్కది కట్టుకుస్తుంది అది కట్టుకున్నపుడేవి చాలా వుండదు." అంటూ నిట్టూర్చాడు.

"పాపం. మీ కెటువంటి చీరె వచ్చిందో?" ద్వంద్వంగా అంది లలిత.

"ఎర్ర చీరె. నల్లంచు ది కట్టు కొచ్చినపుడే."

"స్. స్, చా." అంటూ యికచాలుగాని."

"అదికదె వెళ్ళ మంటావా? లల్లీ."

"ఎక్కడైనా ఊరేగండి" అంటూ కోపంతో లోపలికి పోయింది. ఆ కోపంతో ఆరాత్రి యిద్దరూ మాట్లాడు

ఇండ్ల కట్టడములకు పయోగపడు



ఇనుప సామానులకు

కేట్లాగు ఉచితము

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి.

**Sri Dhanalakshmi Iron Works,**

97/C, South Avani Street,

MADURAI (S. I)

కోలేరు. రామానికి అది కొరతగానే అగుపించింది. తెల్లవారి యిద్దరూ మాట్లాడలేరు. ఏవో యిచ్చిన కాఫీ ముఖావంగా త్రాగేసి సైకి లెక్కి వెళ్ళి పోయాడు స్కూలుకి రామం ఏదో ఆలోచిస్తూ.

"ఏమిటి చెప్మా. యీలా వుంది నాడు జానకి, పంతులమ్మ గారెందుకు సంతోషంగా మాట్లాడ్డం లేదు. ఏదో కారణం ఉంది. ఏం జరిగివుంటుంది?" ఆలోచించాడే గాని లోన ఊహ కండలేదు. ఏలా తెలుస్తుంది?. ఆలోచించాడు. స్ఫురించింది. బడిలోకి వచ్చిన ఆమె చెల్లె కొడుకును లాలించి ఆరాదీశాడు. ఉన్న విషయం బయటపడింది. ఎంత పని జరిగింది. ఎంత అనుమానించాడు. తన ఆదృష్టిలో చూడనే లేరు. చెల్లెలుగా భావించి ప్రేమించాడు. ఎంత పని?. అనుకొని ఏదో వ్రాసేడు కాగితం మీద.

"మేష్టారూ! యిక కానివ్వండి," అన్నాడాయన రామాన్ని ఉద్దేశిస్తూ.

"ఓ. న. మం." అంటూ పలకమీద అక్షరాలు వ్రాసేడు. రామం.

"ఎందుకు ఏలా వచ్చేరు అర్థంకా లేక తడబడింది జానకి.

"తను వ్రాసిన ఉత్తరం అంది వున్నట్టుంది. అందుకే ఉల్లాసంగా వుంది." అనుకున్నాడు రామం.

"పైకి అన్నానేగాని. తనకు మాత్రం వేరు ఆమె కోరిక తీర్చాలని, అయినా యీ వుత్తరం చెబుతూంది నిజానిజాలు." అనుకొని నవ్వుకున్నాడు రాఘవయ్య.

"మొత్తానికి అక్షరాభ్యాసం మీ మాష్టారు చేత చేయించావు?" అంది చెల్లెలు. అందరూ ఫక్కున నవ్వేశారు. కాని ఎదురుగా పళ్ళెంలో వున్న పంచెలు, ఉత్తరీలు, మామిడిపళ్లు వీరందర్ని చూచి నవ్వుతున్నట్టు కన్పించాయి. అందుకే. అక్కడ వుండకూడదు." అనుకొని కాబోలు లలిత తీసేసింది. లలితను చూసి నక్కడ రామం, రామన్న చూచి నవ్వింది జానకి జానకిని చూచి చెల్లెలు నవ్వితే అందులో శృతి కలిపేడు రాఘవయ్య. ఆనవ్వు అబ్బాయి దిద్దుతూ ఉచ్చరిస్తున్న ఓ. న, మం. లో కలసి పోయింది.

పండిత డి.గోపాలాచార్యులవారి

అరుణ

గర్భాశయ రోగనివారిణి

ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్

మదరాసు—17.